వైఎస్సార్‌కు జగన్ నివాళి

విశాలాంధ్ర-వేంపల్లి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి తనయు డు ఏపీ మాజీ సీఎం జగన్ నివాళులు అర్పించారు. పులివెందుల పర్యటనలో భాగం గా మంగళవారం ఆయన బెంగళూరు నుంచి హెలీకాప్టర్‌లో ఉదయం 11 గం టల ప్రాంతంలో వేంపల్లె మండలం ఇడుపులపాయ కు చేరుకున్నారు. అనంతరం వైఎస్సార్ ఘాట్ సమాధి అలాగే అక్కడే వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి వివిధ కార్యక్రమాలకు వెళ్లారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షు డు రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 30, అక్టోబరు 2024 | 8 పేజీలు

రోగులకు మెరుగైన...

వైద్యసేవలు అందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 100 మందికి దయాలసిస్

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి ఏరియా ఆసుపత్రి నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన దయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో దయాలసిస్ బాధితుల సమస్యను దృష్టిలో ఉంచుకొని రాయచోటి ఏరియా ఆసుపత్రి నందు ప్రతిరోజు 100 మందికి దయాలసిస్ చేయడానికి నూతన దయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో దయాలసిస్ చేయించుకోవాలంటే తిరుపతి, చెన్నై వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లేవారని నేడు మన ఏరియా ఆసుపత్రిలోనే దయాల సిస్ రోగులకు మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో 60 మందికి మాత్రమే దయాలసిస్ చేసే సామర్థ్యం ఉండేదని దయాలసిస్ బాధితుల సౌకర్యార్థం 60 నుంచి 100 మందికి దయాలసిస్ చేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి 14 మండలాలకు మధ్యలో ఉందని దీంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. మందుల కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రాబోయే ఆరు మాసాలలో ఆసుపత్రి లోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు

-5లో

కడప కార్పొరేషన్‌లో..

వింత ఆచారం

- బదిలీపై వెళ్లిన ఏఈ తన రూం తాళం పట్టుకెళ్ళిన వైనం

- పట్టించుకోని ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో వింత ఆచారం చోటుచేసుకొంది.నగరపాలక సంస్థలో గతంలో ఇక్కడ ఏఈ గా పనిచేస్తున్న ఓ అధికారిని తన అధికారాన్ని దిక్కరించి తాను విధులు నిర్వహిస్తున్న రూముకు తాళాలు వేసుకొని వెళ్ళింది.ఈ అధికారిని ఈనెల 16 వ తేదీ న కడప కార్పొరేషన్ లో ఏఈగా విధులు నిర్వహిస్తూ బదిలీపై పులివెందులకు వెళ్లారు. అయితే ఆమె ఏఈగా విధులు నిర్వహిస్తున్న రూముకు తాళాలు వేసుకొని వెళ్లిపోయారు. అప్పటినుండి ఆ రూమ్ తాళాలు వేసే ఉన్నాయి ఎవరైనా అధికారులు బదిలీపై వెళ్లినప్పుడు సంబంధిత డీఈ కి కానీ ఈఈ కి కానీ బాధ్యతలు అప్పగించడం ఆనవాయితీ. అలా కాకుండా ఆ రూములో విలువైన ఫైలు ఉన్నాయంటూ తాను తాళాలు వేసుకోవడం చూస్తే

-5లో

ఏపీ టూరిజం కౌన్సిల్ సమావేశంలో పలు ప్రతిపాదనలు

విశాలాంధ్ర- పీలేరు: ఏపీ టూరిజం కౌన్సిల్ సమావేశంలో పలు ప్రతిపాధనలు తెలిపినట్లు ఏపీ టూరిజం కౌన్సిల్ సభ్యులుషేక్ షాకీర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ తో ఏపీ టూరిజం కౌన్సిల్ సమావేశంలో పాల్గొని అజెండాల గురించి చర్చించడం జరిగిం దని పేర్కొన్నారు. అందులో భాగంగా .జిల్లాలో టూరిజం అసెస్ట్స్ బ్యాంక్ గుర్తింపు. ఐదు సంవత్సరాల పర్యాటక కార్యాచరణ ప్రణాళిక స్వర్ణాంధ్ర-2024-29 కి ఆమోదం, జిల్లాలో క్యాలెండర్ ఈవెంట్‌ల విడుదల.టూరిజం ప్రాజెక్టులకు భూమి కేటాయింపు.రెవిన్యూ అతిథి గృహాన్ని డిటిసి, అన్నమయ్య జిల్లా నిర్వహణకు అప్పగించడం.యంజీఎన్ఆర్ఈజీఎస్ కింద టూరిజం స్థలాల రహదారి కనెక్టివిటీ పనులపై సమీక్షలపై జిల్లా కలెక్టర్ అనుమతితో ఏదైనా ఇతర వస్తువులపై సమగ్రంగా చర్చించినట్లు షాకీర్ తెలిపారు.

మున్సిపల్ స్థలాలను పరిరక్షించాలి

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి- కౌన్సిల్ సభలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని కౌన్సిల్ సభలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశించారు. మున్సిపల్ అత్యవసర సమావేశము చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్ చింతకుంట సరితా మాట్లాడుతూ తన వార్డులో కాలువను ఆక్రమించి భవణాలు నిర్మిస్తున్నారని పేర్కొనగా, కౌన్సిలర్ శివజ్యోతి తన వార్డులు కాలువ పక్కనున్న స్థలాలు ఇతరులు ఆక్రమించకుండా ప్రయత్నం చేస్తున్నారని సభలో సూచించారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ మున్సిపల్ స్థలాలు ఎవరైనా ఆక్రమించిన ఎడల తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ వీధి దీపాలు వెలగడం లేదని, సమస్యను పరిష్కరించాలని సభలో సూచించారు. కౌన్సిలర్ జంబాపురం వెంకటలక్ష్మి మాట్లాడుతూ మదూరు కాలువలో పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని కోరారు. వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా మాట్లాడుతూ తన వార్డులోని మహిళా పార్కులో వాచ్‌మేన్ లేకపోవడంతో పార్క్‌లో మందుబాబులు వినియోగించుకోవడం వల్ల ఆ ప్రాంతంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని

-4లో

యువత చేతిలోనే దేశ భవిష్యతు

విశాలాంధ్ర–మదనపల్లె:– దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రతి ఒక్కరు తాము అను కున్న లక్ష్యా లను సాధిం చాలని రామ మూర్తి, మోటివేటర్ తెలిపారు. మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ లో నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగము వారు పేరెంట్స్ మీట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎడ్యుకేషన్ పై ఆసక్తితో చదవాలని అన్నారు. విద్యార్థులకు ముఖ్యంగా క్రమశిక్షణ అవసరమని, దానికి కృషి పట్టు దళ మరియు సాయపాలన అవసరమని, ఇవి ఉంటె ఈ రంగంలో నైనా ఎలాంటి లక్ష్యాన్ని అయిన చేరుకోవచ్చని అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులను వారి విద్యా మరియు కెరీర్ లక్ష్యాలను సాధించేలా ప్రేరేపించే లక్ష్యంతో తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నా రు. యువత చెడు వ్యసనాలకు బానిసై ఎంతో మంది వారి జీవితాల ను నాశనం చేసుకుంటున్నారు. ప్రతి ఒక్కరికీ తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుంది, కానీ వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్ఠగా పయనించి చివరకు విజయం సాధిస్తారు. కొందరైతే దీనికి కారణం లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కనీసం చేయాల్సిన పని కూడా చేయరు. లక్ష్యం గురించి ఆలోచించేవారు అవరోధాలు దాటుకుంటూ, లక్ష్య సాధనకు అనువైన మార్గం గురించి శోధించాలి అని, తల్లిదండ్రుల ప్రోత్సాహం తో విజయం వైపు సాగాలని అన్నారు. కార్యక్రమం లో కళాశాల విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి,అధ్యాపకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : ఛత్తీస్ గడ్ మావోయి స్టులు ఐఈడీకీ, అమర్చిన బ్లాస్టింగ్ బాంబు కు ప్రాణాలు కోల్పోయిన కొడవటికంటి రాజేష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కుటుంబ సభ్యులు ప్రభుత్వం ఆదుకొని వీర జవానురాజేష్ సతీమణి స్వాతి కి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక సాయం అందించాలని ఎమ్మార్పీ ఎస్ నాయకులు, సంజీవ్ మాదిగ, జయ చంద్ర, చెన్నయ్య నారా యణ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వరరావు విజయ కలిసి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి వీర జవాన్ రాజేష్ కుటుంబాన్ని ప్రభుత్వం నుండి రావలసిన వారి కుటుంబానికి ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ ద్వారా డిమాండ్ చేస్తున్నామని గత నాలుగు రోజుల రాష్ట్ర ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ, పాపిరెడ్డి పల్లె గ్రామానికి వచ్చి వీర జవాన్ రాజేష్ కుటుంబాన్ని, పరామర్శించిన వ్యవస్థాపకు లు మందకృష్ణ మాదిగతో ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం నుండి రావాల్సిన వచ్చే విధంగా చూస్తామని చెప్పారన్నా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, సీనియ ర్ భాస్కర్, చలపతి, సుభాష్, రవి జగజీవన్ రావ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రాజేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆశ్రమవాసులకు అన్నదానం

విశాలాంధ్ర–పులివెందుల: పులివెం దుల నియోజకవర్గం లింగాల సమీపంలోని దీనబంధు ఆశ్రమంలో మంగళవారం ఆశ్రమ వాసుల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎల్ఐసి బ్రాంచి మేనేజరు రవీంద్రారెడ్డి, పద్మజ దంపతుల వివాహ దినోత్స వం పురస్కరించు కుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆశ్రమానికి సహకరించిన పద్మజ, రవీంద్రారెడ్డి దంపతులకు ఆశ్రమ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆశ్రమానికి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

విశాలాంధ్ర–సంబేపల్లె : రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం కోస మే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు సంబేపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.రవికుమార్ పేర్కొన్నా రు. మంగళవారం నారా యణరెడ్డి పల్లె గ్రామం గ్రామ సచివాలయం లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విస్తీర్ణ వ్యత్యాసము , జాయింట్ ఫీల్ విభజన, మ్యుటేషన్ సమస్యలు పట్టాదారు పేరు నమోదు మొదలైన సమస్యల యొక్క అర్జీలు స్వీకరించడంతోపాటు వాటిని త్వరితగతిన పరిష్క రిస్తామన్నారు మండలంలో ఇప్పటికే పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు వాటి పరిష్కారం కోసం కూడా కృషి చేస్తున్నాం అన్నారు అలాగే నవంబర్ 1 వ తేదీన గురిగింజకుంట గ్రామం లో గ్రామసభ నిర్వహించడం జరుగుతుం దన్నారు ఈ సభను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు, అధికారులు కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపి మండల నాయకులు నాగే శ్వర నాయుడ, మండల టిడిపి నాయకులు నాగేశ్వర నాయుడు, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రెడ్డి బీజేపీ నాయకులు రేపన శివప్రసాద్ , సహాదేవ రెడ్డి ,రంగారెడ్డి, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

విశాలాంధ్ర – బద్వేలు : నేటి సమాజంలో బాలికలపై జరుగుతున్న అత్యాచారా లు నివారించాలని వాటిపై నేటి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బద్వేల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు గాజుల పల్లి వెంకట సుబ్బారెడ్డి కోరారు. మం గళవారం అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షుడు ముండ్ల పాటి పిచ్చయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దళిత వేదిక అధ్యక్షులు రెడ్డయ్య పాల్గొన్నారు. అధ్యాపకులు మూర సుధాకర్ మాట్లాడుతూ నేటి బాలలు చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ఎనిమిది తొమ్మిది తరగతుల విద్యార్థిని విద్యార్థులు చదివే ధ్యేయంగా పెట్టుకొని చదివి మంచి మార్కులు సంపాదించాలని ఆ విధంగా తల్లిదండ్రుల కు, ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చుకోవే విధంగా విద్యార్థులు ప్రవర్తించాలని వాళ్ళు ప్రసంగించారు. సమాజంలో బాలికల పట్ల జరిగే అత్యాచారాలను నివా రించుటకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల కృషి ఉందని వారిద్దరూ కృషి ఫలితమే నేటి బాలలే రేపటి పౌరులుగా తయారు కావాలని, వ్యసనాలకు దూరంగా ఉండి మంచి పౌరులుగా తయారై విద్యనభ్య సించి మంచి పేరు తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో హై స్కూలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు మంచి సంబోధన వాక్యాలు వినిపించడం జరిగింది.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర–వేంపల్లి: వేంపల్లె మండలం ఇడు పులపాయ ట్రిపుల్ఐటీ కళాశాలలో మంగళ వారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరాన్ని పులివెం దుల డీఎస్పీ మురళీనాయక్ ప్రారంభించారు. శిబిరంలో సుమారు వంద మంది స్వచ్ఛందం గా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మురళీనాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాల న్నారు. రక్తనిల్వలు పుష్కలంగా ఉంటే అనేక ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రక్తదానం పై అపోహలు విడనాడాలన్నారు. రక్తదానం చేయడానికి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు యువత సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ట్రిపుల్ఐటీ డైరెక్టరు కుమారస్వామిగుప్తా తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో అడ్వైజరీ కమిటీ

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కడప వారి ఆధ్వర్యంలో మంగళవారం కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ కెనరా బ్యాంక్ ఆర్ఎమ్ మురళి మోహన్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ లెవెల్ ఆర్సెటి అడ్వైజరీ కమిటీని నిర్వహించారు. ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం ట్రైనింగ్ సెంటర్ నందు జరిగిన కార్యక్ర మాలను రివ్యూ చేశారు. ఈ ఆరు నెలల్లో ఎన్ని ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ చేశారు ఎంత మంది సెటిల్ అయి ఉన్నారు ఎలాంటి ట్రైనింగ్ జరుగుతున్నాయి అనేటువంటి వాటి మీద ఇన్చార్జ్ కలెక్టర్ అదితి సింగ్ రివ్యూ చేయడం జరిగింది. ఆ తర్వాత ఈ సంస్థ నందు జరిగే అన్ని కార్యక్రమాల గురించి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకుల్ని ఏ విధంగా సమీకరిచడం గురించి తెలుసుకున్నారు. వారికి కావాల్సినటువంటి అర్హతలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సంస్థ నందు జరిగే కార్యక్ర మాలను అభినందిం చడం జరిగింది. ఈ సంస్థ నందు నవంబర్ 20వ తారీకు నుంచి మహిళలకు సంబంధించి మహిళల దుస్తుల తయారీ (ఉమెన్స్ టైలర్) బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగుల తయారీ లో ట్రైనింగ్ కడప కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ప్రారంభించడం జరుగు తుంది. ఇక్కడ జరిగే అన్ని కార్యక్రమాలకు ట్రైనింగ్ మెటీరియల్, వసతి భోజన సదుపాయాలు పూర్తిగా ఉచిత గా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమా లను కడప, అన్నమ య్య జిల్లాల నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం పరుచుకోవాల్సిందిగా ఇంచార్జ్ కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్డిసి ఎం జనార్ధన్, పీడీ డిఆర్డిఏ డి. ఆనంద్ నాయక్, నాబార్డ్ డిడియం విజయ్ విహారి, డీఐసి జీఎం చాందు భాష, అర్సెటి డైరెక్టర్ ఆరీఫ్ పాల్గొన్నారు.

అరటి పంటకు జీవామృతం తయారీ

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మండలం ఆదిరెడ్డి పల్లె రైతు శిక్షణ కేంద్రం .ముసల నాయుని పల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో బండి తిరుమల య్య రైతు అరటి పంటకు ద్రవజీవామృతం 200 తయారు చేయడం జరిగింది. ద్రవ జీవమృతం వాడటం వల్ల భూమిలో వానపాములు చైతన్యవంతమై భూమిని బాగా గుల్ల భారుస్తాయి. ఏ డి కృష్ణమూర్తి . మండల వ్యవసాయ అధికారి ప్రసన్నలు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల అధిక లాభాలు తక్కువ పెట్టు బడి తో చేయవచ్చని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో . గ్రామ ఉద్యాన సహాయ కులు పవన్ కుమార్. మధు సుదన్ రెడ్డి. సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

విశాలాంధ్ర – మైదుకూరు : విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ కొనియా డారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మైదుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని పోలీసులు నిర్వహించారు. మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని అనేకమంది పోలీసులు ,ప్రజలు రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్ రక్తాన్ని దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణదానం లాంటి దని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో రక్తాన్ని ఇవ్వడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడిన వారమవు తామన్నారు. సకాలంలో రక్తమందకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజం కోసం దేశం కోసం రేపటి భావితరాల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసుల త్యాగ ఫలితమే మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నా మన్నారు. మెరుగైన సమాజం కోసం పాటుపడినప్పుడే వారి త్యాగానికి మనమందించే ఘనమైన నివాళి అని తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న పోలీసులు ,ప్రజలకు ,డాక్టర్లకు ,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

చాగాలేరులో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర - వేముల : మండల వ్యవసాయ అధికారి చాగలేరు ఆర్ఎస్‌కె కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి. మాట్లాడుతూ రబీలో శనగ సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు శనగ సాగులో ప్రధానంగా ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగులు నివారణకు ఒక కేజీ విత్తనాలకు 8 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి తో విత్తన శుద్ధి చేయాలని తెలిపారు. అలాగే శనగపచ్చ పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులైన లోతు దిక్కులు, లింగాకర్షక బుట్టలు, అంతర పంటలు, పక్షిస్తావరాలు, వేపగింజలు కషాయము తో పిచికారి, వంటి పద్ధతులు పాటించి చివరగా రసాయనిక పురుగు మందులు వాడాలి. శనగపచ్చ పురుగు లార్వా మొదటి రెండు దశలలో ఉంటే ఆసిఫేట్ ఒక లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేయాలి మూడవ దశ, నాలుగవ దశ లలో ఉంటే ఏమమేక్టిన్ బెంజోయేట్ ఒక లీటరు నీటికి 0.3 గ్రాములు కలిపి పిచికారి చేయాలి లేదా నోవాల్యూరోన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అనంతరం క్షేత్ర సందర్శనలో భాగంగా మినుము పంటను పరిశీలించి మినుము పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ లలిత, రైతులు పాల్గొన్నారు.

బి.మఠం వెలుగు ఏపీఎంగా శివప్రసాద్ బాధ్యతలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలం జిల్లా గ్రామీణ నిర్మూలన సంస్థ వెలుగు పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేస్తూ ఇక్కడి నుండి బదిలీపై వెళ్లిన గొల్లపల్లె ప్రకాష్ రావు గోపవరం బదిలీ కావడంతో ఆయన స్థానాన్ని గోపవరం నుండి శివప్రసాద్, బి మఠం మండలానికి ఏపీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 8 42 డ్వాక్రా సంఘాలు గ్రూపు లు అభివృద్ధి చెందే విధంగా ప్రతి మహిళ అభివృద్ధిలో అభివృద్ధిలో ఉండే విధంగా చూస్తామని సంఘాలను కూడా బలోపేతం చేసి బ్యాంకులలో రుణాలు సక్రమంగా చెల్లించే విధంగా చూస్తామని పొదుపులో సంఘాలను ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కోడింగ్‌పై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - రామాపురం : ఇంజనీరింగ్ విద్యార్థులు కోడింగ్ ప్రక్రియ ప్రపంచా న్ని గురించి తెలు సుకోవాలని కే ఎస్ ఆర్ ఎమ్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటరమణ అన్నారు మండల పరిధిలోని బిట్స్ కళాశాలలో మంగళవారం బిట్స్ కళాశాల చైర్మన్ ఏం భాస్కర్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ 150 మంది మొదటి సంవత్సరం విద్యార్థులకు బిగినర్స్ కోడింగ్ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటరమణ ప్రోగ్రా మింగ్ ప్రాథమికలను ప్రోగ్రామింగ్ భాషల అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ వర్క్ షాప్ తో విద్యార్థులు కోడింగ్ ప్రక్రియ పై సందేహాలను నివృత్తి చేసోగలిగారు తమ భవిష్యత్తు కోసం బలమైన పునాది వేసుకునేందు కు కంప్యూటర్ సైన్స్ రంగంలో విజయవం తమైన వృత్తిని నిర్మిం చుకోనేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వారంలో ఆక్రమణలు తొలగిస్తాం

విశాలాంధ్ర-గాలివీడు: ఆర్ అండ్ బీ లో ఆక్రమణలో ఉన్న రేకుల షెడ్లను స్వచ్ఛందంగా తొలగించాలని లేనిచో వారం రోజుల్లో మేమే తొలగిస్తామని ఆర్ అండ్ బీ డీఈ వెంకట సుబ్బయ్య తెలిపారు. మంగళవారం ఆయన మండలకేంద్రం లోని నాలుగురోడ్ల కూడలిలో ఉన్న ఆర్ అండ్ బీ సర్వే నంబర్ 2266 లో 1.80 సెంట్లు సర్వే చేసి ఎక్కడెక్కడ ఆర్ అండ్ బీ స్థలం ఆక్రమ ణకు గురైందో గుర్తించి కూడలి కి స్వాధీనం చేసుకుంటా మన్నారు. ఆక్రణదారులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

నిరుపయోగంగా వాటర్ ట్యాంక్

అవస్థలు పడుతున్న ప్రజలు.. పట్టని అధికారులు

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని జింకల నగర్ లో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్‌ను అధికా రులు పట్టించుకోవ డం లేదు. దీంతో ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతు న్నారు. గ్రామ ప్రజ లు ట్యాంకు వద్ద నిరసన తెలుపు తున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్ మాట్లాడు తూ.... 2003లో డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభం జరిగినప్పటికీ పది రోజులు మాత్రమే తాగునీరు ప్రజలకు అందాయని తర్వాత ప్రజలకు నీళ్లు అందలేదని వారన్నారు. ఈ యొక్క వాటర్ ట్యాంక్ మఠం మండల కేంద్రంలో అతిపెద్ద వాటర్ ట్యాంక్ అని ఆ రోజు గొప్ప గా చెప్పుకున్న అధికారులు, ఈ యొక్క వాటర్ ట్యాంక్ నుండి నీళ్లు జింకల నగర్, సుందరయ్య కాలనీ, భగత్ సింగ్ నగర్, రవీంద్రా నగర్, అంబేద్కర్ నగర్, కక్కయ్య నగర్ కు ఈ యొక్క వాటర్ వెళ్లేందుకు ఆరోజు ఈ ఒక్క ట్యాంక్‌ని నిర్మించడం జరిగింది. అయితే ప్రజలకు ఉపయో గపడు తుందనుకుంటే ఈరోజు మధ్య లోనే వాటర్ రాకుం డా మధ్య లోనే ఆగి పోవడం జరిగింది. ఈ సమస్య పట్ల గ్రామ ప్రజ లు, పెద్దలు అనేకమార్లు అధికారుల దృష్టికి తీసు కెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని, అలాగే అనేక మార్లు పత్రికలో ముద్రించిన ప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోవడం దారుణమని వారు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న సమస్యలు యధావిధిగా అలాగే ఉండడం దారుణమని వారు అన్నారు. ఇప్పటికైనా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సొంత మండలం అయిన బ్రహ్మంగారిమఠం మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలని వారు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జింకల నగర్ గ్రామ ప్రజలు, గోపాల్ చైతన్య నరసింహులు పాల్గొన్నారు.

టపాసుల విక్రయదారులు

నిబంధనలు పాటించాలి: ఆర్డీఓ

విశాలాంధ్ర -బద్వేలు : టపాసుల అమ్మకదారులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తప్పక పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ ఈరోజు ఈరోజు ఆర్డీవో కార్యాలయం జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ టపాకాయల అమ్మకం లైసెన్స్ దారులు తప్పకుండా నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిని పెనాల్టీ విధిస్తామని తెలిపారు. ప్రతి షాపుకు మధ్యన మూడు మీటర్లు దూరం ఉండాలని అలాగే ప్రతి షాపు వద్ద రెండు డ్రమ్ముల వాటరు, రెండు డ్రమ్ముల ఇసుక అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు నాణ్యమైన పటాకులను అందించాలని కోరారు. అధికారులు నిర్ణయించిన గోడౌన్ లో మాత్రమే పటాకులను నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. బద్వేలు మండలానికి సంబంధించి పెద్దమ్మ రోడ్ లోని నూతన ఆర్డిఓ కార్యాలయ నిర్మాణ స్థలంలో తాత్కాలిక నిర్మా ణాలు ఏర్పాటు చేసుకో వాలని తెలిపారు. గోప వరం మండలం వారు పోరుమామిళ్ల బైపాస్ రోడ్డు నందు నిర్మాణం చేసుకోవాలని తెలిపారు అన్ని రకాల అనుమతులు పొందిన తర్వాతనే అమ్మకం ప్రారంభించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. సేఫ్టీ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి అమ్మకాలు జరుపుకోవాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్క షాపు వారు జిఎస్టి చెల్లించి పటాకులను కొనుగోలు చేయాలని తెలిపారు.

బీ.టీ కాలేజీలో ప్రారంభమైన ఎస్వీ యూనివర్సిటీ గేమ్స్

విశాలాంధ్ర-మదనపల్లె : స్థానిక ప్రతిష్ఠాత్మక బిటి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎస్వీ యూనివర్సిటీ 2024-25 విద్యా సంవత్సర మూడవ విడత ఆటల పోటీలు మంగళవారం నాడు ప్రారంభ మయ్యాయి. ప్రారంభ కార్యక్ర మానికి శ్రీ వెంకటేశ్వర యూనివర్సి టీ, తిరుపతి నుండి డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎం. శివశంకర్ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మన శరీర ఆరోగ్యాన్ని మానసిక ఆరోగ్యాన్ని పెంచడమే కాకుండా మన మానవ సంబంధాలను సాంఘిక సంబంధాలను మెరుగుపరుస్తాయని అందువల్ల క్రీడాకారులు అంద రూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని, నిజాయితీగా గెలవడా నికి ప్రయత్నం చేయాలని, కప్పులే కాకుండా చూప రుల హృదయా లను గెలుచుకోవాలని పిలుపు నిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. కృష్ణవేణి మాట్లాడు తూ రెండు రోజుల పాటు బీటీ ప్రభుత్వ డిగ్రీ కళా శాల జరుగుతున్న క్రీడల్లో పాల్గొంటున్న వివిధ కళాశాల విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఆడి ఎస్వీ యూనివర్సిటీకి, బి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీటీ కాలేజీ బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు, యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాల నుండి విచ్చేసిన క్రీడాకారులు వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలంలోని రాచాయపేట రైతు సేవా కేంద్రం పరిధిలోని చెన్నవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి పొలం లో కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు గమ నించి నివారణకు పిప్రోనీల్ గుళికలు ఎకరా కు 8 కిలోలు వాడాలి అని పెడ, మూత్రం, బెల్లం, పప్పు దినుసుల పిండి,బెల్లం ,పుట్ట మన్ను ఉపయోగించి ద్రవ జీవా మృతం తయారు చేయడం . రసం పీల్చు పురుగుల నివారణకు జిగురు పూసిన పసుపు తెలుపు నీలం పల్లాలు, కాండం తొలుచు పురుగు రెక్కల పురుగు నివారణకు లింగాకర్శక బుట్ట లు ఎకరాకు కనీసం 8 బుట్టలు అమర్చడం చేయాలి. పొలం గట్ల మీద కూరగాయలు, చేం దుమల్లి పులు సాగు చేయాలి. బీడు భూములను సాగులోకి తీసుకు రావడం తప్పని సరి. రైతులకు అన్ని రకాల సేవలు రైతు భరోసా కేంద్రం లో పొందాలి. రసాయనిక ఎరువులు అందు బాటులో ఉన్నవి అని తెలిపారు. రబీ లో నువ్వులు పంట సాగు కు రైతులు మొగ్గు చూపు తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఓబులేసు,సుబ్బయ్య, సుధా రాణి, సునంద రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు శ్రీ మజ్జరీ సుబ్బయ్య వెలుగు సీసీ సుదర్శన్ పాల్గొన్నారు.

పొలం పిలుస్తుందిలో అధికారులు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం ఆదిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులు పసుపు అరటి బొప్పాయి పంటలపై సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడి సాధించాలని రైతులను కోరడమైనది. పసుపులో దుంప పరిమాణం పెరగటానికి క్యాల్షియం నైట్రేట్ మరియు మల్టీకేలను డ్రిప్ ద్వారా అందించాలని కెవికె శాస్త్రవేత్త బాలకృష్ణ తెలిపారు. దుంప కుళ్ళు తెగులు నివారించడానికి ట్రైకోడెర్మా వెరిడేను విరివిగా వాడాలని ఏడీఏ కృష్ణమూర్తి తెలిపారు. మరియు ద్రవ జీవామృతం యొక్క డెమోలను రైతులకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏడీఏ కృష్ణమూర్తి మండల వ్యవసాయ అధికారి పసల ప్రసన్న మరియు శాస్త్రవేత్తలు శ్రీవిద్య ఫిరోజ్ మరియు పవన్ కుమార్ రైతు సేవా సహాయకులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

క్రాప్ ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర –సుండుపల్లె: మాచిరెడ్డిగారి పల్లి గ్రామ పంచాయతీలో ని వాయల ఒడ్డు బిడికి లో పొలం పిలు స్తోంది అనే కార్యక్రమం నిర్వ హించడం జరిగినది. ఈ కార్యక్రమ మునకు ముఖ్య అతిథిగా గౌరవ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బి చంద్ర నాయక్ హాజరు అవడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు వివిధ పంటలలో చేపట్టవలసిన యాజమాన్య చర్యల గురించి తెలియపరిచా రు. అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి ఎలా చేయాలో క్షుణ్ణంగా తెలియపరచడం జరిగినది. దీనితోపాటు ఖరీఫ్ మరియు రబీ సీజన్లో క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి ఒక్క రైతు సోదరులు కూడా ఆయా పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ప్రీమియం చెల్లించాలని రైతు సోదరులు ఉద్దేశించి చెప్పడం జరిగినది. అలాగే క్రాప్ లోన్ తీసుకొని రైతులకు కూడా కామన్ సర్వీస్ సెంటర్, మీసేవ, ఆర్ఎస్కే కేంద్రాలలో కూడా అప్లై చేసుకొనుటకు అవకాశం కలదు. గతంలో మాదిరి కాకుండా ఈసారి ప్రభుత్వం వారు కొత్తగా వ్యవసాయ పంటలకు 2% మరియు ఉద్యాన పంటలకు 5% ప్రీమియం చెల్లించాలని రైతు సోదరులకు తెలియ పరచడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి మహబూబ్ బాషా, అగ్రికల్చర్ ఆఫీసర్ రమేష్ రాజు (టెక్నికల్), ఏపీ సీ.యన్. ఎఫ్ మాస్టర్ ట్రైనర్ రాము, క్లస్టర్ ఇంచార్జెస్, ఆంజనేయులు, రామ్మో హన, ఐ సి ఆర్ పి రామాంజులు, వీర నాగయ్య, ఆర్ ఎస్కే ఇన్చార్జ్ ఏం. రెడ్డి నాయక్, రైతులు పాల్గొన్నారు.

వైవీయూ పిఆర్‌సెల్ సంచాలకులుగా డాక్టర్ సరిత

విశాలాంధ్ర– కడప వైవీయూ : యోగివేమన న యూని వర్సిటీ పబ్లిక్ రిలేషన్స్ సెల్ డైరెక్టర్గా డాక్టర్ పి.సరిత ను నియమించారు. ఈ మేరకు విశ్వ విద్యాలయంలోని ఉపకులపతి చాంబర్లో ఇన్చార్జ్ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ లు డాక్టర్ సరితకు నియామకపు పత్రాన్ని అంద జేశారు. ఈమె డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. విశ్వవిద్యాల య జాతీయ సేవా పథకం పీవోగా, పలు సెల్ లకు సమ న్వయకర్తగా, శాఖధిపతిగా పనిచేశారు. రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును, ఎన్ఎస్ ఎస్ రాష్ట్ర పురస్కారాలను అందుకున్నారు. పరిశోధనలో పేటెంట్ కూడా పొందారు. పరిపాలన అనుభవం దృష్ట్యా తొలి మహిళా ప్రజా సంబం ధాల విభాగ సంచాలకులుగా సరితను నియమించారు.

పరీక్షల విభాగ చీఫ్ సూపరింటెండెంట్గా కాత్యాయిని : యోగి వేమన విశ్వవిద్యాలయం అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగం, ప్రొఫెసర్ జి. కాత్యాయ నిని వై.వి. విశ్వ విద్యాలయంలోని పరీక్షల చీఫ్ సూపరిం టెండెంట్గా నియమితులయ్యారు. ఇన్చార్జీ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మలు ఆమెకు నియా మకపు పత్రాన్ని అందజేశారు. ఇదివరకు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్గా పనిచేస్తున్న వైవీయూ ఆంగ్ల విభా గం ప్రొఫెసర్ పి.పద్మను బాధ్యతల నుంచి తప్పించారు.

..పరిరక్షించాలి

(మొదటి పేజీ తరువాయి) అన్నారు. వాచ్మెన్ ఏర్పాటుచేయాలని సూచించారు. కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ తన వార్డులో అక్రమ భవన నిర్మాణాలపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్లో గెజిట్ ప్రకారం వసూలు చేయకుండా టికెట్ రూ.100తో అమ్మారని నిర్వాహకు లు ప్రజల నుండి దోపిడి చేసిన సొమ్మును మున్సిపల్ ఖజానాకు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సభలో సూచించారు. అనంతరం అజెండాలోని అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

పది పరీక్షలు తెలుగు మాధ్యమంలో నిర్వహించాలి

విశాలాంధ్ర - బద్వేలు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను తెలుగు మాధ్యమంలోని నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా వికాస ఉద్యమ జిల్లా అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. మంగళవారం గానుగపెంట హను మంత రావు విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఆంగ్లమాధ్యమం అమలు చేయాలంటూ ఉత్తర్వులించిందని, ఫలితంగా ఒకటి నుండి ఆరు తరగతులలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేసిందన్నారు. ఈ విషయమై ప్రధానోపా ధ్యాయులు, ఉపా ధ్యాయులు ,విద్యార్థులలో అస్పష్టత ఏర్పడి అయోమయం నెలకొందన్నారు. దీనిపై పాఠశాల విద్యాశాఖ తక్షణం స్పందించి సందేహ నివృత్తి చేస్తూ ఉత్తర్వులివ్వాలని ఆయన కోరారు. కొన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యము, మరికొన్ని పాఠశాలల్లో తెలుగు మాధ్యమంలో పరీక్షలు నిర్వహించడం తో, విద్యార్థుల్లో సందిగ్ధత ఏర్పడిందన్నా రు. ఆంగ్ల ,తెలుగు మాధ్యమాలలో, రెండింటిలో పరీక్షలు ఎలా నిర్వహిస్తారని హనుమంత రావు ప్రశ్నించారు.

అధికార భాషా సంఘాన్ని తక్షణం ప్రకటించాలి: కేవలం 20% కూడా అమలు కాని తెలుగు భాష అభివృద్ధికి, తక్షణం ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసం ఘాన్ని నియమించి, మాతృభాషకు పట్టం కట్టాలని భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీ త, ప్రముఖ సాహితీవేత్త, మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్,డాక్టర్ గానుగపెంట హను మంతరావు కోరారు. అధికార భాషా సంఘానికి తగినన్ని నిధులు ఇచ్చి, అధికారాలు ఇవ్వాలని, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కోరుతూ హనుమంతరావు లేఖలు వ్రాశారు.

ప్రపంచ సోరియాసిస్ దినోత్సవం

విశాలాంధ్ర-కడప : ప్రపంచ సోరియాసిస్ దినోత్సవం సందర్భంగా మం గళవారం కడప సర్వజన ఆస్పత్రి రిమ్స్ చర్మ వ్యాధుల విభాగంలో రోగులకు అవగాహ న సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డెర్మటాలజీ హెచ్ఓడి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ ప్రారంభ దశలోనే సోరియాసిస్ వ్యాధికి చికిత్స చేయించుకోవాలని, పువా థెరపీ వంటి ఖరీదైన చికిత్సలు అందుబాటులోనికి తెచ్చిన రిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, డిప్యూటీ సూపరింటెం డెంట్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం 6లక్షలతో పువ థెరపీ మిషన్ ఇచ్చారన్నారు. ఈ సదుపాయం ఈ ప్రాంతంలోని రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దని అన్నారు. కడప వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ మాట్లాడుతూ సోరియాసిస్ మాత్రమే కాకుండా బొల్లి లాంటి అనేక చర్మ వ్యాధులకు ఎటువంటి దుష్పరిణా మాలు లేని చికిత్స చేయవచ్చు, సోరియాసిస్ ఒక దీర్ఘ కాలిక వ్యాధి కనుక చర్మ వ్యాధి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించుకోవాలి అన్నారు. కార్యక్రమంలో జిజిహెచ్ సీఎస్ ఆర్ ఎంఓ డాక్టర్ శ్రీనివాసులు, సూపర్ స్పెషాలిటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్ రెడ్డి, చర్మ వ్యాధుల విభాగాధిపతి, వైద్య అధ్యాపకులు డాక్టర్ నరోత్తమ రెడ్డి,డాక్టర్ శిరీష, పీజీ విద్యార్థులు, నర్సింగ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో భాకరాపేట

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని భారత కమ్యూ నిస్టు పార్టీ (సిపిఐ) బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన వార్డుల పర్యటన భాకరాపేట దళిత వాడలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ.... బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని భాకరా పేట దళిత ప్రజలకు గత రెండు నెలలుగా మంచినీళ్ల సరఫరా కావడం లేదని దీని కారణంగా అక్కడ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకవైపు మున్సిపాలిటీ వాళ్లు వేసే ఇంటి పన్ను కులాయి పన్ను కడుతున్నప్పటికీ మాకు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో పాలకవర్గం నిర్లక్ష్యం చేస్తున్నదని మా ఓట్లతో అందలమెక్కిన నాయకులు అమలు పట్టించుకోవడంలేదని కనీసం నీళ్లు అడుగుతే కూడా ఇచ్చిన పాపాన పోలేదని వారు సిపిఐ బృందం దృష్టికి తీసుకొచ్చారు ఈ భాకరాపేట ప్రాంతానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెన్నంపల్లి వాటర్ ట్యాంక్ నుండి నీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో ఎత్తు బాగాన ఉన్న ఈ ప్రాంతానికి నీరు సరిగా సరఫరా కావడం లేదని దీని కారణంగా ఎక్కడో కొండ కింద ఉన్న నీటి పంపు ద్వారా ఆ ప్రజలు నీళ్ళు తెచ్చుకుం టున్నారని, వర్షం వస్తే ఆ ప్రాంతమంతా జలమయమై రోడ్డు కూడా కనిపించక అనేక ప్రమాదాలకు గురవుతున్నారని దళితుల పట్ల చిన్నచూపు చూపిం చడం సరైనది కాదని తక్షణమే ప్రతిరోజు వారికి మంచినీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని లేకుం టే మళ్ళీ ఇదే సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహి స్తామని హెచ్చరించారు భాకరాపేట దళితులు అన్యాయం జరిగితే సహించబోమని వారికి మౌలిక సౌకర్యాలు కల్పించకపోతే ఇప్పటికే కడుతున్న పన్నులను కట్టకుండా ఆపివేయిస్తామని హెచ్చరించారు ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి సంబంధిత డీఈ గారికి పరిష్కారం చేయాలని ఆదేశించా రని సోమవారం లోపు సమస్య పరిష్కారం కాకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు వెంటనే ప్రతి దళిత పేదల కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు బద్వేల్ పట్టణంలో వార్డుల పర్యటన చేసి వచ్చిన సమస్యలపై నవంబర్ 4వ తేదీన పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లె బాలు, ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, పివి రమణ పట్టణ నాయకులు మునిరత్నం, రవణ, వెంకటేశు నాగరాజు, మధు ఓబులపతి సలోమి, కుమారి ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు నవీన్ రాయల్, మల్లేష్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టిడిపి ధ్యేయం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : బడుగు బలహీన వర్గాల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమ ణ్యం వెల్లడించారు. మంగళవారం ఒంటి మిట్ట కోదండ రామాలయం వెనుకల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి క్లాస్ 1 కాంట్రాక్టర్ ఎస్ వి రమణ సౌజన్యంతో నిర్వహించిన సభ్యత్వ నమోదును సుగవాసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పండుగ వాతావరణంలో సభ్యత నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ముస్లిం మైనార్టీల మహిళల విద్యార్థి నీ విద్యార్థుల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం తెలుగుదేశం పార్టీ కల్పిస్తుం దన్నారు. రాజంపేట నియోజకవర్గంలో సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ కమిటీల్లో పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీలో నిర్లిప్తంగా ఉన్న వారు ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా నిరుత్సాహం తో ఉన్నవారు కూడా ముందుకు వచ్చి పార్టీలో క్రియాశీలకంగా పని చేయాలని కోరారు. సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమ న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గజ్జల నరసింహారెడ్డి, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ, ఎంపిటిసి భాష, నామ వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

నిరుద్యోగులు జాబ్ మేళా

సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాయచోటి:అన్నమయ్య జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతి యువకుల కోసం నవంబర్ నెల 1వ తేదీ రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ఆవరణం లో నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యో గులు సద్వినియోగం చేసుకోవాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ జిల్లా సిల్క్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగార్జున తెలిపారు. జాబ్ మేళాకు ఐసిఐసిఐ, ముత్తూట్ ఫైనాన్స్, టీవీఎస్, ఇండియన్ లిమిటెడ్ యంగ్ ఇండియా అనే ప్రముఖ కంపెనీలు నాలుగు వస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగులు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిప్లమా ఏదైనా డిగ్రీ అర్హత ఉండాలి. జాబ్ మేళాలో ఎంపికైన వారికి 18 నుంచి 30 వేల వరకు జీతం ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యో గులు నవంబర్ ఒకటవ తేదీ తమ విద్యా అర్హతల ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9:30 నిమిషాలకు రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో జరిగే జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని వారు తెలిపారు.

నవంబర్‌లో స్కిల్ సెన్సస్ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర- రాయచోటి: రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టత్మకంగా చేపట్టిన నైపుణ్య గణనను అన్నమయ్య జిల్లా నందు నవంబర్ మొదటి వారంలో ప్రారంభించటం జరుగుతుందని జిల్లా నైపున్యబివృద్ధి అధికారి దాసరి నాగార్జున తెలియచేశారు. దీనిలో భాగంగా మంగళ వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపున్యబివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని సచివాలయ సిబ్బందికి, నైపున్యభివ్రుద్ది సంస్థ సిబ్బందికి, ఉపాధి కార్యాలయం సిబ్బందికి నైపుణ్య గణన - 2024 శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి లక్ష్మీపతి, మదనపల్లి డిఎల్‌డిఓ అమరనాథరెడ్డి, జిల్లా నైపున్యబివృద్ధి అధికారి దాసరి నాగార్జున, జిల్లా జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి దోణప్ప హాజరయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ జిల్లా స్థాయిలో శిక్షణ తీసుకున్న వారు, వారి యొక్క మండలాలలో మిగతా సచివాలయం ఉద్యోగులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. సర్వే నందు 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర డేటాను తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం నిర్వహిస్తున్న నైపుణ్య గణనను (స్కిల్ సెన్సస్)ను సచివాలయ సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ సిబ్బంది, సీడాప్ సిబ్బంది నాక్ సిబ్బంది, ట్రైనర్ రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్దే మా ప్రధాన లక్ష్యం అని తెలుగు దేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెంకటరెడ్డిపల్లి గ్రామపంచాయితీ కేంద్రంలో 1 కోటి 2 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో అటుపోట్లు ఎదుర్కొని కార్యకర్తలకు అండగా నిలబడి 40 సంవత్సరాల రాజకీయ అనుభవంతో 4 వ సారి ముఖ్యమంత్రి గా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులు, పారిశుధ్యం, తాగునీరు తదితర వసతులను కల్పిస్తామన్నారు. ప్రతి గ్రామంలో జరుగు తున్న పనుల వివరాలను ప్రజలందరికీ తెలియజేసేలా సమా చార బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. తెలుగుదేశం నాయకులు కట్టా గుండయ్యనాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు, యామల సిద్దేశ్వర, మద్దిన గిరి, తిరుపతి శేఖర్, తల్లెం రమణారెడ్డి, ధనంజయరాజు, బసిరెడ్డి హెమేశ్వర్ రెడ్డి, చింతల రవిచంద్రారెడ్డి (బజాజ్ షారూం), ఎన్ఎస్ఆర్, తిమ్మిశెట్టిపల్లి మణి, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

..వింత ఆచారం

(మొదటి పేజీ తరువాయి) అధికారులు సిబ్బంది ఎవరు పట్టించుకోలేదు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన కమిషనర్ మనోజ్ రెడ్డి గత కమిషనర్ తరహాలో పరిపాలన చేస్తున్నానంటు న్నాడు తప్ప కిందిస్థాయి సిబ్బంది ఏ మాత్రం ఆయనకు గౌరవం ,ఇస్తు న్నట్లు కనిపించడం లేదు అలా జరిగి ఉండి ఉంటే ఏఈ రూముకు తాళాలు పడేటివి కావు అని సిబ్బంది మాట్లాడు కుంటున్నారు. ఒక ఏ ఈ స్థాయి అధికారిని ఇలా చేయడంతో మొత్తం సిబ్బందికి చెడ్డ పేరు వచ్చేలా ఉందంటూ సిబ్బంది అనుకుంటున్నారు. ఉద్యోగులలో ఎక్కడా లేని విధంగా తాను పనిచేస్తున్న రూముకు తాళాలు వేయడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నగర కమిషనర్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకొని గది తాళాలు తెరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది సంబంధిత అధికారి ఈ ఈ ని వివరణ కోరగా నాకు తెలియదండి నాకెలా తెలుస్తుంది నేను ఈ ఈ నీ కద ఆమెకే ఫోన్ చేసి మాట్లాడండి నాకు తెలియదు అని బదులిచ్చారు.

రైతులకు పవర్ స్ప్రేయర్ పంపులు పంపిణీ

విశాలాంధ్ర -మైలవరం : పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్ (డిసిబిఎల్) యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలి టీ (సిఎస్ఆర్) విభాగం దాల్మియా భారత్ ఫౌండేషన్ (డిబిఎఫ్), 400 పవర్ స్ప్రేయర్ పంపు లను మండలంలోని చిన్న కొమెర్ల గ్రామములో వున్నా దాల్మియా సిమెంట్ సమీపంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు మంగళవారం ఉదయం యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా యూనిట్ హెడ్ మాట్లాడుతూ మెరుగైన పంట రక్షణ కోసం తాము చేపట్టిన కార్యక్రమాల రెండవ దశలో భాగంగా ఈ పంపిణీ చేసినట్లు తెలిపారు. వ్యాధులు మరియు తెగుళ్ళ వల్ల కలిగే పంట నష్టాన్ని నియంత్రించడం, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం మరియు రైతులకు ఇన్ ఫుట్ ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా చేసుకున్నమని తెలిపారు.. డిబిఎఫ్ తమ ప్రతిష్టాత్మక గ్రామ్ పరివర్తన్ ప్రాజెక్ట్ కింద, ఆహార భద్రతను పెంచడానికి, రైతు జీవనోపాధిని మెరుగుపరచడానికి మరియు మరింత పర్యావరణ నాయ కత్వాన్ని మెరుగుపరచడానికి స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని,ఈ పంపిణీ 1,000 ఎకరాలకు పైగా ఉన్న వ్యవసాయ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తుందని ఇది ఆరోగ్యకరమైన దిగుబడిని ప్రోత్సహిస్తుం దని పేర్కొన్నారు. తెగులు ముట్టడి కారణంగా పంట నష్టాలను తగ్గిస్తుందని రైతులు గమనించుకోవాలని సూచించారు. 193 ఫోర్-స్ట్రోక్ పవర్ స్ప్రేయర్స్ మరియు 207 బ్యాటరీతో పనిచేసే స్ప్రేయర్స్ అందించటం జరిగిందని మిరపకా య మరియు సెనగ వంటి పంటలలో రైతులు చీడపీడల నియంత్రణను మరింత సమర్థవంతంగా నిర్వహిం చడానికి వీలు కల్పిస్తుందని ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 20 లక్షలు అని ఆధునిక వ్యవసాయ పరిష్కా రాలతో రైతులను శక్తివంతం చేయడానికి డిబిఎఫ్ యొక్క నిబద్ధతను ఇది ప్రతి బింబిస్తుందని అన్నారు.డిబిఎఫ్ ఈ కార్యక్రమానికి రూ. 8,89,500 అందజేయ గా లబ్ధిదారులు రూ. 13,55,500 అందజేసినట్లు తెలిపారు. రైతులు తరచుగా ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం, వనరులు మరియు సహాయక వ్యవస్థలకు చేరువకాలేరని దాల్మియా భారత్ వద్ద, అధునాతన వ్యవసాయ వ్యవసాయం కార్యక్రమాల ద్వారా చిన్న మరియు సన్నకారు రైతులను శక్తివంతం చేయడానికి మేము అంకితభావంతో ఉన్నామని తెలిపారు. రైతులకు సమర్థవంతమైన, పర్యావరణ అనుకూలమైన పంట నిర్వహణ పద్దతులను అందించటం ద్వారా స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మా లక్ష్యం " అని రైతులకు మరింత సహాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో దాల్మియా సిమెంట్ పరిశ్రమ ప్రతినిధులు మరియు సియస్ ఆర్ విభాగం జయరాములు పాల్గొన్నారు.

ఐఏఎస్ చదవాలన్న మహిళలకు 3న స్క్రీనింగ్ టెస్ట్

20మందికి ఫ్రీ కోచింగ్: టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: డిగ్రీ పూర్తి చేసి ఐఏఎస్ చదవాలన్న ఆసక్తి ఉన్న మహిళలకు ఈనెల 3వ తేది ఎస్‌కేఎస్సీ డిగ్రీ కళా శాలలో స్క్రీనింగ్ టెస్టు నిర్వహించడం జరుగుతోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నంద్యా ల కొండారెడ్డి మాట్లాడుతూ ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలవడం జరిగిందన్నారు. అనంతరం ధర్మవరం నియోజకవర్గంలో ఐఏఎస్ చదవాలన్న ఆసక్తి ఉన్న మహిళలకు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మినరసయ్య ఐఏఎస్ అకాడమి ద్వారా 25మందికి ఐఏఎస్ ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఒక్కొక్కరికి రెండు లక్షలు ఖర్చు అవుతోందని ఆ ఖర్చు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ వారే భరిస్తూ ఉచితంగా ఐఏఎస్ కోచింగ్ ఇప్పిస్తున్నా రన్నారు. ప్రొద్దుటూరులో కూడ ఐఏఎస్ చదవాల న్న ఆసక్తి ఉండి ఆర్థిక స్థోమత లేని మహిళలకు 20మందికి ఐఏఎస్ ఉచిత కోచింగ్‌ను ఏర్పా టు చేయనున్నట్లు తెలి పారు. ఒంటేరు శ్రీనివా సుల రెడ్డి మాట్లాడుతూ నీట్, ఐఐటీ, జేఈఈ మెయిన్‌లో కూడ ప్రొద్దుటూరులో విధ్యార్థులు రాణించాలని ఐఏఎస్‌పై ఆసక్తి ఉన్న మహిళలకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడం హర్షించదగ్గ విశయం అన్నారు. నవంబర్ 3వ తేది జరిగే స్క్రీనింగ్ టెస్టులో ఐఏఎస్ చదవాలన్న మహిళలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 98856 09999, 99850 61155కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

...వైద్యసేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి) తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్, డాక్టర్లు నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీ సీఈవో ఓబులమ్మ: కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పీ సీఈవో ఓబులమ్మ మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్లల గురించి జెడ్పి సీఈఓ చర్చించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం తమ క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువగా మంచినీటి సమస్య భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి వాటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసానిచ్చారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు.

పక్షవాతానికి సరైన వైద్యమే పరిష్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పక్షవాతం వచ్చిన వెంటనే సరైన వైద్యం అందిస్తే అంగవైకల్యం లేకుండా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుం దని కన్సల్టెం ట్ న్యూరో సర్జన్, జగదీష్ న్యూరో కేర్ ఎండి డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ పక్షవాత దినోత్సవం పురస్కరించు కుని సీఎస్ఐ హై స్కూల్ ఎదురుగా ఉన్న జగదీష్ న్యూరో కేర్ ఆస్పత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షవాతం వచ్చిన వెంటనే వీలైనంత త్వరలో వైద్యం అలా కాకుండా నాటు వైద్యాలు చేయించుకొని కొంతమంది వస్తున్నారని తెలిపారు. పక్షవాత లక్షణాలు తల తిరగడం, సరిగ్గా నడవలేక పోవడం, కంటి చూపు మసక రావడం, చూపు తగ్గడం, మూతి వంకర పోవడం, ఒక వైపు చెయ్యి, కాలు సచ్చుపడడం, తిమ్మిరి రావడం, మాట కడబడటం, సరిగ్గా మాట్లాడ లేకపోవడం ఉన్నవారు త్వరగా ఆసుపత్రికి రావాలని చెప్పారు. మెదడులో ఒక భాగం అకస్మాత్తుగా రక్తం గడ్డకట్టి ప్రసరణ ఆగిపోవ డం, రక్తనాళాలు చిట్లడం వల్ల పక్షవాతం వస్తుందని పేర్కొన్నారు. అటువంటి వారికి ఎం.ఆర్.ఐ స్కానింగ్ ద్వారా జబ్బును గుర్తించి ట్రీట్మెంట్ మొదలు పెడితే త్వరగా కోలుకునే అవకాశం ఉంద న్నారు. . పక్షవాతం వచ్చిన వారు ఆసుపత్రి లో చేరిన తర్వాత నిపుణులైన ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది చికిత్స అందిస్తారని తెలిపారు. ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ఆకు పేషనల్ థెరపీ ద్వారా సాధారణ జీవితాన్ని రోగికి కలిగించవచ్చని పేర్కొన్నారు. కోలుకో వడం వ్యాధి తీవ్రతను బట్టి ఉంటుందని చెప్పారు. అనంతరం పక్షవాతానికి సంబం ధించిన సమాచార కరపత్రాలను ఆవిష్కరించారు.

భూ వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

ఆర్ అండ్ బి లో పోటాపోటీగా రేకుల షెడ్లు ఏర్పాటు

చేతులెత్తేసిన రెవెన్యూ,ఆర్ అండ్ బి అధికారులు

విశాలాంధ్ర-గాలివీడు: భూ వివాదంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న ఘటన మంగళవారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గత ప్రభుత్వంలో రోడ్డు విస్తరణలో భాగంగా గాలివీడు మండలకేంద్రంలోని గేటు నాలుగురోడ్ల కూడలివద్ద అక్రమ నిర్మాణాలను తొలగించారు.సర్వే నంబర్ 2266లో మొత్తం ప్రభుత్వ భూమి 1.80 యకరాలు ఉండగా, అందులో సర్వే అనంతరం 1.50 యకరాల భూమిని ఆర్ అండ్ బీ కి అప్పగించగా మిగిలిన 30 సెంట్ల భూమిని పిహెచ్సీకి కేటాయించినట్లు రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు.అయితే ఇదే క్రమంలో నాలుగురోడ్ల కూడలి విస్తరణ ప్రక్రియ టెండర్ల దశలో వుండగా,కొందరు స్థానికులు ఖాళీగా ఉన్న ఆర్ అండ్ బీ స్థలంలో పోటా పోటీగా రేకుల షేడ్లను ఏర్పాటు చేశారు. మరోవైపు రేకుల షెడ్లు వెనుక భాగంలో ఖాళీగా ఉన్న జాగా తమ అనుభవంలో ఉందంటూ కొందరు ముస్లింలు రేకులతో బౌండరీ ఏర్పాటు చేయగా, అయితే అది తమ పట్టా భూమి అంటూ అరవీడుకు చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి వర్గం వారు రేకులను తొలగించారు.దీంతో రెండు వర్గాల మధ్య ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది.గత రెండు రోజులుగా జరుగుతున్న ఈసంఘటనల నేపధ్యంలో ఎలాంటి గొడవలు,వివాదాలు తలెత్తుతాయోనని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇంతా జరుగుతున్నా కనీసం రెవెన్యూ అధికారులు గానీ ఆర్ అండ్ బీ అధికారులు గానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం కొసమెరుపు.ఇదే విషయమై తాసీల్ధార్ భాగ్యలతని వివరణ కోరగా ఆర్ అండ్ బీ అధికారులతో కలసి సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించి హద్దులు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు.

మా వాటా మాకివ్వాల్సిందే..!టపాసులు స్టాల్స్ పై అధికారుల జులుం.!!

విశాలాంధ్ర-గాలివీడు:టపాసులు దుకాణాల నిర్వహణలో తమ వాటాగా టపాసులు ప్యాకేజీ తమకు ఇవ్వాల్సిందేనని అధికారుల ఒత్తిడితో దుకాణదారులు తలలు పట్టుకొంటున్నారు. సంవత్సరకాలం పాటు వేచిచూస్తూ దీపావళి పర్వదినంతో ఒక్కసారిగా నూతనోత్తేజంతో తమ వ్యాపార కార్యకలాపాలకు తెచ్చిన అప్పులన్నీ తీర్చేసి కొంత ఆదాయం వెనక్కి వేసుకుందామనుకున్న టపాసులు దుకాణాల నిర్వాహకులకు మామూళ్ల ఇచ్చుకునే జాడ్యంతో నిరాశే ఎదురౌతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాణాసంచాను ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావడానికి వ్యాపారులు రెండు రకాల పన్ను చెల్లించాలి.తరువాత దశలో హోల్ సేల్,రిటైల్ విక్రయదారులు రెవెన్యూ,పోలీసు, అగ్నిప్రమాపక,పంచాయతీ తదితర శాఖల అనుమతులు తీసుకోవాలి.దీనికి లైసెన్స్ రుసము చెల్లించాల్సి ఉంటుంది.దీని వరకు బాగానే వున్నా వివిధ శాఖలకు ఇవ్వాల్సిన ముడుపులు చిన్న దుకాణానికి కూడా ఐదు వేల వరకూ ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు.మరోవైపు బాణాసంచా విక్రయాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు దీపావళి ముందు రోజు ఆశాఖకు చెందిన సిబ్బంది చేరుకుని ఇతరత్రా శాఖలతో మాకు సంభంధం లేదు మా సార్ చెప్పారు మాకివ్వాల్సిన టపాసులు ప్యాకేజీ ఖచ్చితంగా మాకివ్వాలంటూ దొరికినన్ని టపాసులు పట్టుకెళ్లడం పరిపాటిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి ఖర్చులన్నింటి వల్లే బాణాసంచా ధరలు సాధారణం కంటే ఎక్కువ పెరిగినట్లు చెబుతున్నారు.వెంటనే జిల్లాస్థాయి అధికారులు చొరవచూపి బలవంతపు వాసూళ్లను కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాలని దుకానదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు ప్రజల ఆకాంక్ష మేరకు పని చేయాలి

విశాలాంధ్ర -రామసముద్రం :అధికారులు ప్రభుత్వ ఆదేశాలతో ప్రజల ఆకాంక్ష మేరకు పని చేయాలని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష తెలిపారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కుసుమ కుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి సంక్షేమం నినాదంతో ముందుకెల్తోందని ప్రజా సంక్షేమ భాగస్వామ్యంలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని అభిప్రాయపడ్డారు అనునిత్యం ప్రజలు తనను కలుసుకోవడానికి రావచ్చునని చెప్పారు విద్య వైద్యం వ్యవసాయం అభివృద్ధిలో కీలకమని తెలిపారు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిగా ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని చెప్పారు కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి తహసిల్దార్ నిర్మలాదేవి ఎంపీడీవో భాను ప్రసాద్ వైస్ ఎంపీపీలు వెంకటరమణారెడ్డి గంగాధర్ నాయుడు మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ కొండూరు నారాయణరెడ్డి తిప్పన్న చలపతి నాయుడు కృష్ణంరాజు యాదవ్ చిన్ను స్వామిసీతారామస్వామి రాజేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి

సమస్యలను పరిష్కరించేందుకు కృషి :ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె : మున్సిపాలిటీ అభివృద్ధికి కావాల్సిన వనరులను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమకూరుస్తామని ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితి సరిగా లేదని,అయితే మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కావాల్సిన వనరులను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమకూరుస్తామన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పట్టి పీడిస్తోందని,దీనిపై జిల్లా కలెక్టరును సంప్రదించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్ అజాం,జింకా వెంకటాచలపతి, పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డులలో నీటి సమస్య,వీధిలైట్ల సమస్య అధికంగా ఉందని, ఇంకా అనేక సమస్యలు తిష్ట వేశాయన్నారు. ఇందుకు అధికారులు సరైన రీతిలో స్పందించలేదని చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై చైర్ పర్సన్ స్పందిస్తూ పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా కౌన్సిలర్లకు మున్సిపల్ అధికారులు అందుబాటులో ఉండాలని,విధుల పట్ల నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం అజెండాలోని అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి, నూర్ అజం, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగ..పొంచివున్న ప్రమాదం

ఫిర్యాదు చేసినా పట్టించుకోలేని గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర-గాలివీడు:మండలంలోని గోరాన్ చెరువు గ్రామం వడిశలంక పల్లిలో విద్యుత్ తీగ తెగి పడటంతో ప్రమాదం పొంచివుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో స్కీం బోరువద్ద ఉన్న విద్యుత్ తీగ తెగి పడటంతో మహిళలు, చిన్నపిల్లలు,పశువులు అటువైపు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు.ఇదే విషయమై పలుమార్లు లైన్ మెన్ దృష్టికి తీసుకెళ్లగా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఫలితం లేకపోవడంతో విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయగా సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని స్థానికుడు మౌలాలి ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్టీఆర్ ఇళ్లకు ఉచితంగా ఇసుక నీళ్లు అందిస్తా

మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష

విశాలాంధ్ర -రామసముద్రం : ప్రభుత్వం పేదలకు అందించే ఎన్టీఆర్ ఇళ్లకు తన సొంత నిధులతో ఇసుక నీళ్లు అందిస్తానని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్షాజహాన్ బాషా తెలిపారు. మంగళవారం ఆయన రామసముద్రం మండలంలోని మాలేనత్తం అరికెల మానేవారిపల్లి పంచాయతీలలోరోడ్డు పనులకు భూమి పూజ చేశారు ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఒకటిన్నర సెంటు స్థలం ఇచ్చిందని కూటమి ప్రభుత్వం రెండు సెంట్లలో స్థలం ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఇళ్ల నిర్మాణానికి గతంలో 1,50,000 ఉండగా నేడు నాలుగు లక్షల రూపాయలు అందిస్తున్నట్లు చెప్పారు ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్లు వేస్తామన్నారు. ప్రజల నమ్మకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వమ్ము కానీయరని పేర్కొన్నారు ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చునని చెప్పారు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో డి ఈ చంద్రశేఖర్ కొండూరు నారాయణరెడ్డి రూపేష్ రెడ్డి సుధాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి కృష్ణంరాజు యాదవ్ మహేష్ రెడ్డి స్థానికం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ లోపే మదనపల్లె జిల్లా ప్రకటించాలి

జిల్లా సాధన సమితి డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లె:రాబోయే రెండేళ్లు 2025, 2026 జనాభా లెక్కల సేకరణ చేపడుతున్న నేపథ్యంలో, అంతకు ముందే అనగా ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి మదనపల్లెను జిల్లాగా ప్రకటించి, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు మదనపల్లె ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పీటీయం శివప్రసాద్ డిమాండ్ చేశారు. రాబోయే రెండేళ్లు దేశ వ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ చేపడుతున్నట్లు,అనంతరం 2027లో జమిలి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జనాభా లెక్కల సేకరణ సమయంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు అవకాశం ఉండదు. ఆ వెంటనే జమిలి ఎన్నికలకు వెళుతుండడంతో జిల్లా ఏర్పాటుకు ఎలాగూ అవకాశం ఉండదు. కావున సీఎం చంద్రబాబు మదనపల్లె ప్రజల ఆకాంక్షలు గౌరవించి, వెంటనే మదనపల్లెను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ చివరి నాటికి మదనపల్లె జిల్లా ఆకాంక్ష సాకారం కాగలదని ఇక్కడి ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. తమ ఆకాంక్షల్ని నిర్లక్ష్యం చేస్తే ప్రజలు మలివిడత ఆందోళన ప్రారంభించి, ఉధృతం చేస్తారని హెచ్చరించారు.

భూ సమస్యలు ఉంటే గ్రామ సభ దృష్టి తీసుకురావాలి - తాసిల్దార్

విశాలాంధ్ర - రామాపురం : నీలకంఠరావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలో రీ సర్వే జరిపినప్పుడు ఒకరి భూమి మరొకరికి మారి ఉన్న గ్రామసభ దృష్టి తీసుకోవాలని తాసిల్దార్ రామాంజనేయులు అన్నారు మండలంలోని నీలకంఠ రావు పేట రెవెన్యూ గ్రామ పరిధిలో 1644.18 ఎకరాలు రీ సర్వే జరిపారు భూమి కొలతల్లో తేడాలు వచ్చి ఉన్న ఒకరి భూమి మరొకరికి మారి ఉన్న పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నారని రైతులు ఎలాంటి ఆందోళన పడవలసిన పనిలేదని ఆయన గ్రామసభ దృష్టి తీసుకొచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మహబూబ్ బాషా రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ శశికళ ఆర్ ఐ సమత్ ఖాన్ వీఆర్వో కవిత సర్వేర్ అరుణ్ కుమార్. తెలుగుదేశం నాయకులునియాజ్ భాష వల్లి పెంచల్ రెడ్డి అబ్బో ముజాహిద్ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంకాలమ్మ ఆలయాన్ని దర్శించుకున్న పీలేరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం వేపుల బైలులో వెలసి ఉన్న అంకాలమ్మ అమ్మవారిని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా పీలేరు టిడిపి శ్రేణులు వేపుల బైలు గ్రామ టిడిపి యువ నాయకులు వసంతాల రాజ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర- పీలేరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగంపల్లి నందు ప్రహరీ గోడ నిర్మించుటకు స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి గంగాధరం వినతి పత్రం అంద జేశారు.ఉన్నత పాఠశాలల జంగం పల్లినందు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు దాదాపు 140 మంది విద్యార్థినిలు. ఉన్నారని 3.5 ఎకరాల విస్తీర్ణంలో ప్రహరీ గోడ లేనందున పశువులు ఆవరణంలోకి వచ్చి మొక్కలు, చెట్లు నాశనం చేస్తున్నాయన్నారని తెలిపారు. విద్యాబోధనకు, పాఠశాల అభివృద్ధికి ప్రహరీగోడ లేనందున ఆటంకం కలుగు తుందన్నారు.ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి గంగాధరం, వి . రేణుక, కె .షరీఫ్, బి .వి . రమణ, జీ . రామమూర్తి ఎన్ .రమణయ్య. అనందరాజు,అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీపావని చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

బి.ఏ రాజుస్వామికి పోలీస్ అధికారులచే ఘనసన్మానం

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె పట్టణం అమ్మ చెరువు మిట్టపైన గల శ్రీపావని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రాజుస్వామిని స్థానిక నీరుగట్టువారిపల్లెలో గల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు వన్ టౌన్ సిఐ చాంద్ బాషా, తాలుకా సిఐ కళా వెంకట రమణ, ట్రాఫిక్ సిఐ కృష్ణయ్య, ట్రాఫిక్ ఎస్.ఐ.రమాదేవి, ట్రాఫిక్ ఏఎస్ఐ చంద్రయ్యలు కలసి సన్మానించారు. ట్రస్ట్ ద్వారా సామాజిక బాధ్యతగా సేవలు అందిస్తున్న రాజుస్వామిని అభినందించారు. అలాగే దుశ్శాలువ, పుష్పగుచ్ఛం అందించి ఆయన స్ఫూర్తిని కొనియాడారు. శ్రమను నమ్ముకొని జీవనం సాగిస్తున్న రాజుస్వామి తనవంతు బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ఉండటం పట్ల అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక అమ్మచెరువుమిట్ట నందు గల శ్రీపావని చారిటబుల్ ట్రస్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రాజుస్వామి, ఆయన సతీమణి జానకమ్మ మరియు కుమారుడు గౌతమ్ స్వాములు వారికీ సాధారంగా ఆహ్వానం పలికారు. రానున్న రోజుల్లోను తమవంతు సేవలను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

భూముల రీసర్వే పరిష్కారమే గ్రామసభ లక్ష్యం - తహశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని రాఘవ రాజుపురం గ్రామ పంచా యతీ పరిధిలోని గంగరాజు పురంలో భూముల రీసర్వే పూర్తి అయిందని తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్ పేర్కొన్నారు.గంగరాజుపురం గ్రామ పరిధి లో రీసర్వే పూర్తి అయిన సందర్భంగా మంగళవారం తహశీల్దార్ అధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహశీ ల్దార్ మాట్లాడుతూ రీ సర్వేలో అన్యాయం జరిగిందనే వారు సంబం ధిత రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోని న్యాయం పొంద వచ్చున్నారు.భూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే భూ రికార్డుల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామ న్నారు.ఈ గ్రామసభలో ఆర్ఐ లక్ష్మీదేవి,రీ సర్వే డిప్యూటీ తహ శీల్దారు మానస, సీనియర్ అసిస్టెంట్ మల్లిఖార్జున రెడ్డి, సర్పంచ్ ఆర్వీ రమణ, విఆర్ఓ సుజన, తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య యూనివర్సిటీలో అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ ప్రారంభం

విశాలాంధ్ర -రాజంపేట: బోయనపల్లిలోని అన్నమాచార్య యూనివర్సిటీలోని ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ ఈనెల 28వ తేది నుంచి 30వ తేది వరకు జరగనుందని, ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా గోపీరాజ్, ఏపీఎస్ఎస్ డీసీ వారు విచ్చేయడం జరిగిందన్నారు. అనంతరం ముఖ్య అతిథి గోపీరాజ్ క్లౌడ్ ఉపయోగాలు, ఆపరేటింగ్ సిస్టమ్ విశిష్టత తదితర విషయాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ లో పాల్గొనడం వలన తమ మేథోశక్తిని పెంపొందించుకోవచ్చన్నారు. తమ కళాశాలలో ఇలాంటి వర్క్ షాప్ ను ప్రారంభించి విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వడంపట్ల తమ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికోసం తమ కళాశాలలో అన్ని మౌలిక వసతులను కల్పించామని, కావున విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సి మదన్ కుమార్ రెడ్డి, డాక్టర్ టి హరికృష్ణ, అధ్యాపకులు, కో-ఆర్డినేటర్ బి హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు: సిఐ మోహన్

విశాలాంధ్ర - ఖాజీపేట: ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే వాహన దారులు కఠిన చర్యలు ఎదుర్కో వాల్సి వస్తుందని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఖాజీపేటలో ఆర్సి, లైసెన్సు లేని ద్విచక్ర వాహనదారులకు పోలీసులు చలనా విధించారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని ఆపి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మోహన్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ఆర్ సి, లైసెన్సు ధ్రువ పత్రాలు తప్పక కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా ఉండాలని మైనర్ల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట సీఐ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు వైద్యపరీక్షలు

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు చేసినట్లు గాలివీడు వైద్యాధికారులు డా.రఫీక్, డా.తేజస్విని తెలిపారు. మంగళవారం గాలివీడుఆరోగ్యకేంద్రం పరిధిలోని వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, విషజ్వరాల వ్యాప్తిపై అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వైద్యపరీక్షల అనంతరం విద్యార్థులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు నిర్వహించిన పోటీలలో వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యార్థిని ప్రతిభ

వక్తృత్వ పోటీలలో జిల్లా స్థాయి రెండవ స్థానం

విశాలాంధ్ర- పీలేరు :పోలీసులు నిర్వహించిన పోటీలలో వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యార్థిని ప్రతిభతో పాటు వక్తృత్వ పోటీలలో జిల్లా స్థాయి రెండవ స్థానం సాధించి జిల్లా ఎస్ పి. విద్యాసాగర్ నాయుడు చేతులమీదుగా బహుమతి అందుకుందని వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాటలాడుతు సైబర్ క్రైమ్ నివారణలో విద్యార్థుల పాత్ర(రోల్ అఫ్ స్టూడెంట్స్ ఇన్ ది ప్రివెన్షన్ అఫ్ సైబర్ క్రైమ్) అన్న అంశంపై జిల్లా పోలీసులు నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలలో పీలేరు వీఎస్ఎన్ సిద్ధార్థ ఒలంపియాడ్ లో 9వ తరగతి చదువుతున్న సనా ముబారక్ జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించిందని తెలిపారు.మూడు రోజుల క్రితం రాయచోటిలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో సనా ముబారక్ పాల్గొన్ని విజేతలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎంపిక చేసి బహుమతులు అందజేశారని తెలిపారు.రాయచోటిలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన బహుమతుల ప్రధాన ఉత్సవంలో సనా ముబారక్ జిల్లా ఎస్పీ నుంచి రెండవ బహుమతి అందుకుందని తెలిపారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సనా ముబారక్ ను వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి మాధవి, ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

అవినీతి నిర్మూలనలో యువత కీలకపాత్ర పోషించాలి

విశాలాంధ్ర - ఖాజీపేట : అవినీతి నిర్మూలనలో యువత కీలకపాత్ర పోషించాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ టీ. శ్వేత పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్రం, శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం ట్రస్ట్ సంయుక్తంగా అవినీతి నిర్మూలన వారోత్సవాలలో భాగంగా ఖాజీపేట మండల కేంద్రంలోని సాహిత్య డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ టీ. శ్వేత మాట్లాడుతూ భారత ప్రభుత్వం మరియు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరంపై మాట్లాడారు. అవినీతిని అరికట్టడంలో యువత ముందుండి పోరాడాలని, సమాజంలో మంచి మార్పుకు దారితీయాలనే ఆశయంతో తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అవినీతి ఉన్నచోట ప్రశ్నించే ధైర్యం కలిగి ఉండాలని, తప్పు జరుగుతుందన్నప్పుడు వెనకాడకుండా ప్రశ్నించడమే నిజమైన ధైర్యమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, పి. నవీన్ కుమార్ (కామర్స్ లెక్చరర్), జే. విజయ్ కుమార్, మేజీసియన్ వై. హరేరామ్, మాలకొండయ్య, వీర నరేష్, ఉపేంద్ర, సుబ్బారావు తదితరులు పాల్గొని, అవినీతి నిర్మూలనలో సమాజానికి దోహదం చేయాలనే పిలుపునిచ్చారు.

ఏకగ్రీవంగా యుటీఎఫ్ నూతన మండల కమిటీ

విశాలాంధ్ర-రాజంపేట: జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు జరిగిన ప్రాంతీయ స్వర్ణోత్సవ మహా సభలందు రాజంపేట మండలానికి నూతన యు టీ ఎఫ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి యు టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. గౌరవాధ్యక్షులుగా పి.ఎల్.ఎన్.వి ప్రసాద్, అధ్యక్షులు జి.నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి కే.శివయ్య, కోశాధికారి కే.రామచంద్ర, ఉపాధ్యక్షులుగా పి.రవి చంద్ర ప్రసాద్, మహిళా ఉపాధ్యక్షురాలుగా కే.తులశమ్మ, మండల సీపీఎస్ కన్వీనర్ గా కే.శివ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ తెలిపారు. అలాగే జిల్లా కౌన్సిలర్లు గా ఎం.నాగేశ్వర గౌడ్, డి.చెంగల్ రాజు, పి.వెంకట సుబ్బయ్య, కే.వెంకట సుబ్బయ్య,బి.హరినాథ్, ఎం.నాగభూషణం రాజు, ఎం.వెంకట రమణ, ఆర్.సుబ్రమణ్యం, ఆర్.రెడ్డెమ్మ, పి.కవిత, పి.మంజుల వాణి, మండల కార్యదర్శులుగా డి.ఈశ్వర్ రాజు, కే.నరసయ్య, ఏ.చంద్రయ్య, డి.వెంకట రమణ, యు.అరుణా దేవి, జి.భాగ్య లక్ష్మి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగిందని తెలిపారు.

ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యాలయంలో తెలుగు అమలు భేష్!

విశాలాంధ్ర–కడప కలెక్టరేట్ : కడపలో ఉన్న ప్రముఖ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యాలయంలో తెలుగు అమలు బేసుగ్గా ఉందని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా. తవ్వా వెంకటయ్య కొనియాడారు. మంగళ వారం ఆయన కడపలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో కడపలో నడుస్తున్న ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యాలయంలో తెలుగు అమలు ప్రశంసనీయ తగినదన్నారు. ఆస్పత్రి ఆవరణంలోకి అడుగు పెట్టింది మొదలు ప్రతిచోట ఆంగ్లంతో పాటు తెలుగు నామ పలకాలను కూడా ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. పల్లె ప్రాంతాల నుంచి వచ్చే సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యే రీతిలో దవాఖానా లోని ప్రతి చోట తెలుగులో నామ ఫలకాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. విచారణ దగ్గర మొదలు ప్రతి పరీక్ష విభాగం దగ్గర తెలుగులో వ్రాయబడి ఉందన్నారు. ఆస్పత్రి ఆవరణంలో ప్రతి చోట తెలుగును తప్పనిసరిగా ఉపయోగించారన్నారు..ఇంత గొప్పగా తెలుగు అమలు ఈ మధ్యకాలంలో ఎక్కడ చూడలేదని తవ్వా వెంకటయ్య చెప్పారు. ఎల్వీ ప్రసాద్ వైద్య నేత్రాలయం చూసైనా వారి అడుగుజాడల్లో నడిచి తెలుగు నేలలో ఉన్న ప్రతి ఒక్కరు తమ కార్యాలయంలో తెలుగును తప్పనిసరిగా అమలు అమలు చేయాలని తవ్వా కోరారు.

మెప్మా బజార్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం

విశాలాంధ్ర–పులివెందుల: మహిళలు ఆర్థికంగా ప్రోత్సహించేందుకు మెప్మా బజార్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో మంగళవారం మెప్మా మిషన్ రాష్ట్ర డైరెక్టరు తేజభరత్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన పిండి వంటలు, సొద్దరొట్టెలు,, ఆట వస్తువులు, చీరలు, డ్రెస్ మెటీరియల్స్, , హెయిర్ రిబ్బన్స్, వైరు బుట్టలు తదితర స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. వాటి తయారీ విధానం తదితర విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తక్కువ ధరలకు నాణ్యమైన వస్తువులు లభించడం శుభపరిణామన్నారు. స్వయం సహాయక సభ్యులు తయారు చేసిన వాటికి మార్కెట్ వసతి కల్పించా లన్న ఉద్దేశంతో ఇటాంటి స్టాల్స్ ఏర్పాటు చేయడం మంచి దన్నారు. మెప్మా అధికారి హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరిన్ని స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి నెలలో రెండురోజుల పాటు మెప్మా బజార్‌ను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు హాలు గంగాధర్‌రెడ్డి, చంద్రమౌళి, పలువురు కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి తాహసిల్దారుగా శ్రీనివాసులు

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె తహసిల్దార్ గా శ్రీనివాసులు మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. ఇన్చార్జి తాసిల్దారుగా ఉన్న ప్రసన్న లక్ష్మి లక్కిరెడ్డి పల్లె తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. లక్కిరెడ్డిపల్లె మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్గా రాజేష్ బాధ్యతలు చేపట్టారు. రైతుల సమస్యలపై ఎప్పుడిక్కుడు అందుబాటులో ఉంటూ పరిష్కారం దిశగా కృషి చేస్తామని తాసిల్దార్ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ మండలంలో ఎక్కువ రెవిన్యూ పరంగా భూ సమస్యలు ఉన్నాయని పరిష్కరించేందుకు సిబ్బందితో కలిసి తన వంతు కృషిచేసి రైతులకు న్యాయం చేస్తానని అన్నారు.

సాగు భూముల సాధనకు సమర శంఖం పూరించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర–కడప రూరల్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న దళితులకు వ్యవసాయ కూలీలకు, గిరిజనులు రెండు ఎకరాల సాగు నీకోసం ప్రజా సంఘాలు ఉద్యమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కోరారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం దళిత హక్కుల పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య సంయుక్త సంఘాల సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.వీరశేఖర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..... పాలకుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వ్యవసాయ కూలీలు దళితులకు గిరిజనులకు సాగు చేసుకోవడానికి ఒక్క ఎకరం భూమి కూడా లేదని సంవత్సర తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ భూములు లేవని చెబుతున్నారని భూములు ఉన్న దగ్గరమాత్రం డబ్బు,అధికారం ఉపయోగించుకుని బినామీ పేర్లతో వందల ఎకరాలు పట్టాలు చేయించుకుని ఎస్టేట్స్ కట్టుకుంటున్నారు. కుటుంబాలు పెరుగుతున్న ఎప్పుడో తాతలు పెద్దలు సంపాదించిన భూములే ఉన్నాయన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అసైన్మెంట్ కమిటీ జరగకుండానే భూముల పందారం జరిగిందని అది సరిపోదు అన్నట్లు ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకువచ్చి దళితుల పేదల భూములను కొల్లగొట్టారని చూసారని ఈ ప్రభుత్వం కొంతకాలం హోల్డ్ లో పెట్టాలని చెబుతుందని ఏ ప్రభుత్వాలు మారిన ల్యాండు శాండు మైనింగ్ వాటిలో ఒకటే విధానం అవలంబిస్తాయి అందుకే పేదవాడికి మూడు సెంట్ల ఇంటి స్థలం మూడు ఎకరాల ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలని గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి ఈ మూడు సంఘాలు కలిసి మళ్లీ దరఖాస్తులు పెట్టించి ఆర్డీవో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మానియేల్ , మునయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరమణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పగడ పూల మల్లికార్జున, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మం, శంకర్ నాయక్, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

బిటెక్ రవికి బిజెపి వినతి

విశాలాంధ్ర–వేంపల్లి: గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తిచేయాలని గాలి హరిప్రసాద్ కోరారు ఈ మేరకు వేంపల్లికి విచ్చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవిని భాజపా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్ తో కలసి పలు సమస్యలు ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు కోట్ల ఇరవై రెండు లక్షల రూపాయలతో చేపట్టిన బస్టాండ్ పూర్తి గాక ప్రజలు ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అక్కడ కనీసం తాత్కాలిక మరుగు దొడ్లు నిర్మించా లని కోరినట్లు చెప్పారు. ట్రిపుల్ఐటికి బస్సు లేక విద్యార్థులు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని , బస్సు సర్వీస్ ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరానట్లు చెప్పారు. ఒక కోటి ఇరవై లక్షల రూపాయలతో నిర్మించిన రైతు బజారు ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు ,ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం,వైద్యుల కొరత గురించి చెబితే త్వరలోనే ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకువెళ్లి ఆసుపత్రికి డయాలసిస్ సెంటర్ మంజూరు చేయిస్తామని చెప్పినట్లు చెప్పారు తదితర సమస్యలు ఆయనకు చెప్పగా త్వరలోనే అన్ని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పినట్లు చెప్పారు.కేంద్రంలో రాష్ట్రంలో డబులింజన్ సర్కార్ ఉండడం వల్ల ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందని అన్నారు ఎన్నికల హామీలు అన్ని అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.

ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ గోడ పత్రాలు విడుదల

విశాలాంధ్ర–కడప రూరల్ : కార్మికుల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) గౌరవ అధ్యక్షులు కేసి.బాదుల్లా, నగర అధ్యక్ష,కార్యదర్శి నరసింహులు,తారక రామారావులు తెలిపారు. మంగళ వారం స్థానిక కడప నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ సంబంధించిన గోడ పత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమకు తగ్గ వేతనం, పని భద్రత, కార్మికుల హక్కులు కోసం అనేక పోరాటాలు చేసి సాధించిన గొప్ప చరిత్ర కలిగిన సంఘం అన్నారు. పరాయి పాలనలో ఉన్న భారతదేశ విముక్తి కోసం స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐటీయూసీ పాత్రను కార్మిక వర్గంలోకి విస్తృతంగా తీసుకువెళ్లవలసిన అవసరం నేడు ఎంతైయినా ఉందన్నారు. కార్మికుల హక్కులు సాధించుకోవడం కోసం పోరాటాల స్ఫూర్తిని కార్మిక వర్గానికి అందించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యం కానీ శక్తులు, కార్మికవర్గ వ్యతిరేక శక్తులు, కార్పొరేట్ అనుకూల శక్తులు నేడు అధికారంలో ఉన్నాయని, సంస్కరణల పేరుతో కార్మికులు పోరాడి సాధించుకొన్న హక్కుల ను రద్దు చేయడం, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు అమలు చేయడం ద్వారా పాలకుల నైజం తేటతెల్లమైందని పేర్కొన్నారు. స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు రూ ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రవేటీకరణ ఆపాలని కోరారు. మతోన్మాదాన్ని కార్మిక వర్గంలో రెచ్చగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకిక ప్రజాస్వామ్యం కోసం, న్యాయం,ప్రమానత్వం కోసం ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాశి,రాజులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఆయిల్‌బాల్స్ విడుదల

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బాకారాపురం లయోలా కళాశాల సమీపంలో అలాగే రోటరీపురం బ్రిడ్జి వద్ద నీరు నిలచిన ప్రదేశంలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్‌ను విడుదల చేసినట్లు డాక్టర్ శాంతకుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు అవసర మైన అయిల్ బాల్స్ తయారు చేయం చినట్లు తెలిపారు. అయిల్ బాల్స్‌ను మురుగు నీటి కుంటల్లో, వర్షపునీటిలో తదితర ప్రాంతాలల్లో వాటిని వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విడుదలచేశా మన్నారు. ప్రజలు కూడా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్తలు సుభహాన్‌బి, బుజ్జి, మేరీ, మంజుల, సుజాత, ఆశాకార్యకర్తలు హుసేన్‌బి, మేరీ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

కడప నగరపాలక సంస్థకు అవార్డు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్:కరోనా కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం స్వానీ ది కడప నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు సేవల ను చేసినందుకు ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు ఇచ్చారని కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయనను ఫోన్ లో వివరణ కోరగా కరోనా కష్ట కాలాలలో వీధివిక్రయదారులకు రుణాలు ఇప్పించడంలో వారికి కనీస వసతులు కల్పించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నేషనల్ అవార్డ్స్ , రాష్ట్రస్థాయి అవార్డ్స్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మన కడప నగరపాలక సంస్థ కు అవార్డు వచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు. మెప్మా సిబ్బంది కడప నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న వీధి విక్రయదారులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించినందుకు వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించినందుకు ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాలు అందించినందుకు ఈ అవార్డులు దక్కాయని తెలిపారు